1st Year Happy Work Anniversary.


షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 40 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 10 ఫిబ్రవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 40 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 10 February 2026 PAGES : 8 PRICE : 3/-

# సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు.. ప్రభుత్వ ప్రగతి నివేదిక ఇదే



- 204 అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణతో పేదల ఆకలి తీరుస్తున్నామన్న సీఎం చంద్రబాబు
- రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమని ప్రకటన
- మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీ పూర్తి చేశామన్న ముఖ్యమంత్రి
- గత ప్రభుత్వ హయాంలో పోలవరం డయాఫ్రమ్ వాల్ ధ్వంసమైందని విమర్శ
- 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్న చంద్రబాబు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 09)**

సంక్షేమ పథకాల అమలు నుంచి భారీ పెట్టుబడుల ఆకర్షణ వరకు తమ ప్రభుత్వ పాలన దార్శనికతను, భవిష్యత్ లక్ష్యాలను ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు. రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూనే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను, అధికార దుర్వినియోగాన్ని ఎండగట్టారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించామని, గత ప్రభుత్వం వీటిని రద్దు చేసి పేదవాడి కడుపు కొట్టిందని విమర్శించారు.గత పాలనలో జరిగిన భూ అక్రమాలపై ముఖ్యమంత్రి తీవ్ర స్థాయిలో -మిగతా 2లో

# అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దు: పవన్‌కల్యాణ్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 09)**

క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సూచించారు. క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని చెప్పారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన వివిధ శాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పవన్ పాల్గొని మాట్లాడారు. తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని పవన్ అన్నారు. అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని తేల్చిచెప్పారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ.11,328 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ.25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10వేల కోట్ల పనులు ప్రారంభమయ్యాయని పవన్ తెలిపారు.

# మార్చి నాటికి పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 09)**

'సంజీవని' ద్వారా జులై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు (జష్టుఋఅనతీఋఋఎబ) అధికారులను ఆదేశించారు. కేర్ అండ్ గ్రో ద్వారా మాతాశిశు ఆరోగ్యం, పెరుగుదల వివరాలు నమోదు చేయాలని చెప్పారు. జనాభా నిర్వహణ, సంజీవని ప్రాజెక్టు, పౌష్టికాహారంపై సోమవారం సీఎం చంద్రబాబు సంబంధిత శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. "మాతాశిశువులకు పౌష్టికాహారంతోపాటు సప్లిమెంట్స్ అందించేలా చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం, అంగన్వాడీల్లో పౌష్టికాహారం అందేలా చూడాలి. సాధారణ ప్రసవాలు పెరిగేలా, సిజేరియన్లు తగ్గేలా చూడాలి. 60 ఏళ్లు దాటితే ఏ పనీ చేయలేమన్న సైకాలజీని ప్రజల్లో మార్చాలి. వివిధ వర్గాలతో అధికారులు మాట్లాడితే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఫ్యామిలీ కార్డు బెనిఫిట్ సిస్టం ద్వారా జూన్ నాటికి సమగ్ర కార్డులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలి. వచ్చే ఏడాది ఎయిడ్స్ ఫ్రీ ఏపీగా డిక్లేర్ చేస్తాం.జనాభా విషయంలో చాలా -మిగతా 2లో

# అమెరికాతో ట్రేడ్ డీల్.. ఆసియాలో మెరుగైన స్థితికి భారత్

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 09)**

అమెరికాతో ట్రేడ్ డీల్ తర్వాత ఆసియాలో భారత్ మెరుగైన స్థితికి చేరుకుందని జేఎం ఫైనాన్షియల్ (ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సంస్థ) నివేదిక వెల్లడించింది . ఈ ఒప్పందం భారత మార్కెట్లకు సానుకూలాంశమని పేర్కొంది. భారత కరెన్సీ బలపడటానికి దోహదం చేస్తుందని రాసుకొచ్చింది.



భారత్- అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్యఒప్పందం ఖరారైన సంగతి తెలిసిందే. ఈ డీల్ నేపథ్యంలో భారత ఉత్పత్తులపై ఉన్న 50శాతం సుంకాలు 18 శాతానికి తగ్గాయి. పాకిస్థాన్, చైనా, శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి పలు ఆసియా దేశాలపై అగ్రరాజ్యం అమలుచేస్తోన్న సుంకాలతో పోలిస్తే ఇది తక్కువ కావడం గమనార్హం. "ఎగుమతులు పుంజుకుంటాయి. సుంకాలు తగ్గడం వల్ల అమెరికా తో భారత వాణిజ్య మిగులు తిరిగి పెరగడానికి మద్దతు లభిస్తుంది. ఎగుమతుల్లో పెరుగుదల -మిగతా 2లో

# కమ్యూనిస్టుల భావజాలమే విధ్వంసకరం

నెయ్యి కల్తీపై ప్రతి హిందువు బాధపడుతున్నాడు: పల్లా శ్రీనివాసరావు
సైబర్ నేరగాళ్లపై హైదరాబాద్ పోలీసుల ఉక్కుపాదం
మహిళ కంపార్ట్‌మెంట్‌లో ఆగంతుకుడు
కమ్యూనిస్టుల భావజాలమే విధ్వంసకరం



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 09)**

భద్రతను దృష్టిలో ఉంచుకుని వ్యూహాలు రూపొందించడం, మౌలికవసతుల కల్పన, మావోయిస్టుల ఆర్థిక మూలాలను దెబ్బకొట్టడం తదితర చర్యలతో వామపక్ష తీవ్రవాదం నడ్డి విరిచామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ముందుగా అనుకున్న మేరకు మార్చి 31 నాటికి ఈ ముప్పు పూర్తిగా తొలగిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టుల భావజాలం దేశానికి -మిగతా 2లో

# 'పరీక్షా పే చర్చ'లో దేశ నిర్మాణంపై విద్యార్థులకు మోదీ పాఠాలు

వికసిత భారత్ గురించి విద్యార్థులు ఆలోచించడంపై ప్రధాని మోదీ హర్షం
అన్నం వృథా చేయకపోవడం దేశ నిర్మాణంలో భాగమేనని సూచన
విజయానికి క్రమశిక్షణే పునాది అని విద్యార్థులకు ప్రధాని స్పష్టీకరణ



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 09)**

'పరీక్షా పే చర్చ'లో విద్యార్థులతో ముచ్చటించిన ప్రధాని మోదీ 10, 12వ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే 'వికసిత భారత్' నిర్మాణం గురించి ఆలోచిస్తుండటం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్తు లక్ష్యాలపై యువత దృష్టి సారించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఇవాళ 'పరీక్షా పే చర్చ 2026' రెండో ఎపిసోడ్‌లో భాగంగా ఆయన దేశవ్యాప్తంగా విద్యార్థులతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో తమిళనాడులోని కోయంబత్తూరుతో పాటు పలు ప్రాంతాల విద్యార్థులతో ప్రధాని సంభాషించారు. 2047 నాటికి దేశాభివృద్ధికి దోహదపడాలనే విద్యార్థుల ఆసక్తిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా అభివృద్ధి చెందిన దేశాల పౌరులలో ఉండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. "ఇంట్లో భోజనం చేసేటప్పుడు ప్లేటులో ఒక్క మెతుకు కూడా వృథా -మిగతా 2లో

# బంగ్లాదేశ్ ఎన్నికలు ఒక నాటకం

అవి ప్రజాస్వామ్యబద్ధంగా జరగడం లేదు
అధికారంలోకి ఎవరొచ్చినా సంక్షోభం తప్పదు
పాక్‌తో స్నేహానికి యూనస్ వెంపర్లాడుతున్నారు



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 09)**

బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలను ఓ నాటకంగా అభివర్ణించారు ఆ దేశ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా. దేశంలోని అతి పెద్ద రాజకీయ పక్షమైన తమ పార్టీ(అవామీ లీగ్)ని పోటీ చేయకుండా నిషేధించి నిర్వహించే ఈ ఎన్నికలకు ఎలాంటి విలువ ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం ఏర్పడే ఏ ప్రభుత్వమైనా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. 2024 ఆగస్టులో విద్యార్థుల ఉద్యమం కారణంగా హసీనా ప్రభుత్వం కుప్పకూలిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. బంగ్లాదేశ్‌లో గురువారం ఎన్నికలు జరగనున్న ఎన్నికల నేపథ్యంలో హసీనా అన్నారు.

# ట్రంప్ బెదిరింపులు.. 37 ఏళ్ల సంప్రదాయానికి ఖమేనీ బ్రేక్..

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 09)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇరాన్‌కు చేరువలో అమెరికా తన యుద్ధ నౌకలను మోహరించిన సంగతి తెలిసిందే.   ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీంలీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ 37 ఏళ్ల



సంప్రదాయానికి బ్రేక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 8న ఎయిర్‌ఫోర్స్ కమాండర్లతో ఏటా ఆయన భేటీ అవుతుంటారు. ఈసారి ఆ సమావేశంలో ఆయన పాల్గొనలేదని ఇరాన్ ఇంటర్నేషనల్ వెల్లడించింది. 1989లో సుప్రీంలీడర్‌గా బాధ్యతలు అందుకున్న దగ్గరినుంచి చివరకు కరోనా సమయంలో కూడా ఈ వార్షిక సమావేశాన్ని ఆయన మిస్ చేయకపోవడం గమనార్హం. 1979లో ఫిబ్రవరి 8న పహ్లవీ పాలకులకు వ్యతిరేకంగా రుహెుల్లా ఖొమేనీకి వాయుసేన అధికారులు విధేయత ప్రకటించారు. దాంతో గత నాలుగు దశాబ్దాలుగా ఆ రోజుకు గుర్తుగా ఎయిర్‌ఫోర్స్ అధికారులు సుప్రీం లీడర్‌తో సమావేశం అవుతుంటారు. ఇదిలాఉంటే.. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా తమ సైనిక మోహరింపులు పెంచుతోంది. ఆ దేశం వైపు తమ నౌకాదళం కదులుతోందని, అది అక్కడికి చేరుకున్న తర్వాత ఎలా పనిచేస్తుందో చూద్దామంటూ -మిగతా 2లో

# సంఘ్ ఆదేశిస్తే పదవీ విరమణ చేస్తా




**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 09)**

తన పదవీ విరమణపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. వయసుతో సంబంధం లేకుండా పనిని కొనసాగించాలని సంఘ్ తనను కోరిందన్నారు. ఒకవేళ పదవి నుంచి దిగిపోవాలని ఆదేశిస్తే.. వైదొలిగేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ మేరకు మాట్లాడారు. కులంతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ ఒక హిందువే ఆర్ఎస్ఎస్ చీఫ్‌గా ఉంటారని ఆయన వ్యాఖ్యానించారు. వీర్ సావర్కర్‌కు భారతరత్న పురస్కారం ఇస్తే దాని ప్రతిష్ఠ పెరుగుతుందని భాగవత్ అన్నారు.

అందుకే సంఘ్‌కు మంచి రోజులు భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్‌కు 'మంచిరోజులు' వచ్చాయా? అని ప్రశ్నించగా.. దాన్ని మరో కోణంలో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మించేందుకు ఆర్ఎస్ఎస్ కట్టుబడి ఉందని, దానికి మద్దతు తెలిపిన వారికి ప్రయోజనం చేకూరిందని వివరణ ఇచ్చారు. సిద్ధాంతపరమైన విధానాలకు కట్టుబడి ఉండటంతోపాటు.. వాలంటీర్ల కృషి వల్ల సంఘ్‌కు మంచి రోజులు వచ్చాయని మోహన్ భాగవత్ అన్నారు. 'ఉమ్మడి పౌరస్మృతి' గురించి ప్రస్తావన రాగా, అన్ని వర్గాలను పరిగణనలోకి తీసుకొని దాన్ని రూపొందించాలని, అది విభేదాలకు -మిగతా 2లో

## హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు స్క్రీనింగ్, వ్యాక్సినేషన్ క్యాంప్

### క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)**

హజ్ యాత్రకి వెళ్లే ముస్లిం సోదర, సోదరీమణులకు కూటమి ప్రభుత్వం నుండి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. నగరంలోని రిమ్స్ ఆవరణలో హాజీలకు మెడికల్ స్క్రీనింగ్ పరీక్షలు, వ్యాక్సినేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జిల్లాలో 60 మంది హాజ్ యాత్రకు వెళ్ళేందుకు అవకాశం కల్పించిందని, వారందరికీ ఆర్థికంగా సహాయ కార్యక్రమాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుంచి వెళ్లే హాజీలకు హాజ్ కు వెళ్లే ముందు గిఫ్ట్ రూపంలో తన సొంత నిధులతో వాళ్లకు ఏం అవసరం అయితే అవి అందిస్తానని అన్నారు. హాజ్ యాత్రకు వెళ్లి అల్లా దర్శనం చేసుకొని సంతోషంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉడా చైర్మన్ షేక్ రియాజ్, హాజ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ హుస్సేన్, నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కమలశ్రీ, సర్వజన సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు, ఆర్ఎంఓ డాక్టర్ మాధవీలత, డాక్టర్ హకీమ్, డాక్టర్ హన్నా కీర్తి, డాక్టర్ హేమలత, డాక్టర్ సంతోష్, మైనార్టీ నాయకులు కపిల్ భాష, నామినేని కిరణ్, హజు మున్నిసా, రసూల్, అమరుల్లా, అల్లాబక్షు, మత పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే మీ కోసం

### మీ కోసంకు 124 ఫిర్యాదులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)**

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం" నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను పోలీస్ అధికారులు స్వీకరించి వారితో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు, ఇతర సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ప్రజల విశ్వాసం పెంపొందించడమే కాకుండా బాధితులకు తక్షణ సహాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని అధికారులు పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఒంగోలు రూరల్ ఇన్స్పెక్టర్ యం శేషగిరిరావు, సంతమాగులూరు సీఐ కె వెంకటరావు, కొండేపి సీఐ సోమశేఖర్, ప్యానెల్ అడ్వొకేట్ బి బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు.. ప్రభుత్వ ప్రగతి నివేదిక ఇదే

ఆరోపణలు చేశారు. "తాడేపల్లి ప్యాలెస్ వద్ద హెలిపాడ్ కోసం ఒక ప్రైవేటు భూమిని అక్రమంగా 22ఏ నిబంధన కింద చేర్చారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఈ స్థాయిలో అధికారాన్ని దుర్వినియోగం చేయడం దారుణం. ఇది కేవలం తాడేపల్లికే పరిమితం కాలేదు, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇలాంటివి జరిగాయి" అని వ్యాఖ్యానించారు. దీనికి పరిష్కారంగానే భూవివాదాలు లేని పకడ్బందీ సర్వే ప్రక్రియను చేపట్టామని, క్యూఆర్ కోడ్, ఇతర భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని తెలిపారు.

2027 నాటికి పోలవరం పూర్తి.. 20 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

రాష్ట్ర అభివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరిస్తూ, పోలవరం ప్రాజెక్టును 2027 పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. రూ.440 కోట్లతో నిర్మించిన డయాఫ్రమ్ వాల్‌ను గత పాలకులు ధ్వంసం చేయడం వల్ల, ఇప్పుడు దాని పునర్నిర్మాణానికి అదనంగా రూ.1000 కోట్లు ఖర్చవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు శ్మశానం, ఎడారి అని విమర్శించిన అమరావతిని వచ్చే మూడేళ్లలో దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరంగా (మోస్ట్ లివబుల్ సిటీ) తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.

ఉద్యోగాల కల్పన, పారిశ్రామిక ప్రగతిపై మాట్లాడుతూ.. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను, 5,757 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టులతో ఏపీ రూపురేఖలు మారనున్నాయని అన్నారు.

అధికారులంతా టీమ్ స్పిరిట్‌తో పనిచేసి, ప్రభుత్వ పాలన ప్రజలకు వేగంగా అందేలా చూడాలని (స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్) పిలుపునిచ్చారు. రైతుల కోసం మార్కెట్ జోక్యం, ధాన్యం కొనుగోళ్లకు తక్షణ చెల్లింపులు, రోడ్ల నిర్మాణం, ఇంటింటికీ కుళాయి, యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ వంటి పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. 2026-27 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ ఉండాలని అధికారులను ఆదేశించారు.

## కమ్యూనిస్టుల భావజాలమే విధ్వంసకరం

విధ్వంసకరమని షా వ్యాఖ్యానించారు. ఈ భావజాలాన్ని భారత్ త్వరగా వదిలించుకోవాలని అన్నారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని నయా రాయ్‌పుర్‌లో ఆదివారం వామపక్ష తీవ్రవాదంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

## మార్చి నాటికి పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ

దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరిగింది. యూరప్‌లోని 20 దేశాల్లో ఏజింగ్ సమస్యతో సామాజిక వేడుకలు లేవు. ఏపీలో మార్చి నాటికి పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకొస్తాం. పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేయాలి. పరీక్షలంటే విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా చూడాలి" అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

## 'పరీక్షా పే చర్చ'లో దేశ నిర్మాణంపై విద్యార్థులకు మోదీ పాఠాలు

చేయకుండా తినడం అలవాటు చేసుకోండి. ఇలా దేశంలోని ప్రతి ఒక్కరూ చేస్తే ఎంత ఆహారం ఆదా అవుతుందో ఊహించండి. ఇలాంటి చిన్న పనులే బలమైన, బాధ్యతాయుతమైన భారత నిర్మాణానికి పునాదులు వేస్తాయి" అని మోదీ విద్యార్థులకు వివరించారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రెడ్ లైట్ పడినప్పుడు ఆగడం వంటి చిన్న విషయాలు కూడా వ్యక్తిగత క్రమశిక్షణకు నిదర్శనమని ప్రధాని తెలిపారు. స్ఫూర్తి, ప్రేరణ వంటివి విజయానికి కేవలం అదనపు హంగులు మాత్రమేనని, కానీ క్రమశిక్షణే దానికి అసలైన పునాది అని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో విడతగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి 4.5 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు రావడం విశేషం. పరీక్షల ఒత్తిడిని తగ్గించడంతో పాటు దేశ ప్రగతిలో తమ పాత్ర గురించి విద్యార్థులను ఆలోచింపజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

## ట్రంప్ బెదిరింపులు.. 37 ఏళ్ల సంప్రదాయానికి ఖమేనీ బ్రేక్..

ట్రంప్ హెచ్చరికలు కొనసాగుతున్నాయి. అమెరికా తమపై దాడికి పాల్పడితే అది పశ్చిమాసియాలో ప్రాంతీయ యుద్ధానికి దారితీస్తుందని ఖమేనీ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఒకవైపు రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం కొనసాగుతుండగా.. మరోవైపు ఒమన్ వేదికగా పరోక్ష చర్చలు జరుగుతున్నాయి. అణు కార్యక్రమంపై భవిష్యత్ సంప్రదింపులకు బాటలు వేసేందుకే ఇరు దేశాలు ఈ చర్చల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది.

## సంఘ్ ఆదేశిస్తే పదవీ విరమణ చేస్తా

దారితీయకూడదని భాగవత్ సూచించారు. జనాభాలో మతపరమైన అసమతుల్యత గురించి మాట్లాడుతూ, మత మార్పిళ్లు, విదేశీయుల చొరబాట్లు, జననాల రేటు తగ్గిపోవడం అందుకు ప్రధాన కారణాలని భాగవత్ చెప్పారు. ప్రతి కుటుంబంలోనూ ముగ్గురు పిల్లలుండాలని శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నాయని, అయితే దాన్ని పాటించాలా లేదా అన్నది వ్యక్తిగత ఎంపిక మాత్రమేనని ఆయన వ్యాఖ్యానించారు.

## అమెరికాతో ట్రేడ్ డీల్.. ఆసియాలో మెరుగైన స్థితికి భారత్

దేశంలోకి డాలర్ ప్రవాహం పెగడానికి దోహదం చేస్తుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ మెరుగుపడనుంది. ఇవన్నీ భారత ఈక్విటీలకు మరీ ముఖ్యంగా ఎగుమతి ఆధారిత రంగాలకు సానుకూలాంశాలు. వీటిని పరిగణనలోకి తీసుకుంటే అధిక సుంకాలు ఎదుర్కొంటున్న పలు ఆసియా దేశాలతో పోలిస్తే భారత్ స్థితి మెరుగపడింది. అయితే ఈ పరిణామాలతో మన దేశంలోకి విదేశీ సంస్థాగత పెట్టుబడులు అమాంతం కాకుండా క్రమక్రమంగా పెరిగే అవకాశం ఉంది" అని ఆ నివేదిక గుర్తుచేసింది. ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్ ఖరారయ్యింది. ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ తెరుస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్న సంగతి తెలిసిందే. భారత్‌లోని రైతులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్ ఆవిష్కర్తలు, మత్స్యకారులకు కొత్త అవకాశాలు సృష్టిస్తుందని కేంద్రం వెల్లడించింది.

## బ్రాహ్మణుల అభ్యున్నతే లక్ష్యం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)**

బ్రాహ్మణుల సర్వతో ముఖ అభివృద్ధి లక్ష్యంగా బ్రాహ్మణ సంక్షేమ సమితి పనిచేస్తుందని సమితి నిర్వాహకులు తెలిపారు. నూతనంగా ఏర్పడిన బ్రాహ్మణ సంక్షేమ సమితి ఆత్మీయ సమ్మేళనం స్థానిక కేశవ స్వామి పేటలోని శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానం ప్రాంగణంలో ఉన్న మినీ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నగరానికి చెందిన పలువురు బ్రాహ్మణ ప్రముఖులతో పాటు దాదాపు 150 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత మహిళలు లలితా సహస్రనామ స్తోత్ర పారాయణ విష్ణు సహస్రనామ పారాయణ చేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన జరిగింది. సమితి నిర్వాహకులు గంజాం శ్రీ రంగనాథ్, డివిఎల్ రాఘవరావు, దేనుకొండ వెంకట సుబ్బారావు, మాగంటి శ్రీనివాసుమూర్తి సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కోఆర్డినేటర్ టీవీ శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ బ్రాహ్మణులు సమాజంలో అభివృద్ధి సాధించాలంటే విభేదాలు విడనాడి ఐక్యతగా ముందుకు సాగాలన్నారు బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలను ఆయన వివరించారు. హెల్ప్ సంస్థ నిర్వాహకులు ఎన్వీఎస్ రామ్మోహన్ మాట్లాడుతూ రాబోయే మూడు నెలలు పేద బ్రాహ్మణ మహిళలకు నెలకు 2,000 రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకులు ఉచితంగా అందజేస్తానని హామీ ఇచ్చారు. ప్రముఖ జ్యోతిష్య పండితులు పురోహితులు వ్యామజాల ప్రసన్న కుమార్ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా కదిలితే అభివృద్ధి అసాధ్యం కాదని అందుకోసం చేపట్టే ఏ కార్యక్రమానికైనా తన వంతు సహాయ సహకారాన్ని అందజేస్తానని అన్నారు. ఇక మరొక బ్రాహ్మణ సంఘ నాయకులు ద్రైతా రామ్మూర్తి మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం ద్వారా ఒకరికొకరు మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని వీటి ద్వారా కలిసికట్టుగా ముందుకు సాగే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో చీమకుర్తి రాఘవేంద్రరావు, గాలి సత్యవాణి, ఆడిటర్ రాంప్రసాద్, ఇనమనమెల్లూరి మురళీకృష్ణ, మరుదూరి సాయిబాబు, లంక ప్రసన్నకుమార్ శర్మ, వైవికె ప్రసాద్, కె వరలక్ష్మి, పింగళి ప్రభాకర్, రామచంద్రుని చలపతిరావు, మానేపల్లి కుమార్ శర్మ, పి బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్ కే రాముడు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 9)**

పొదిలి నుంచి గుంటూరుకు వెళ్లే ఆర్టీసీ బస్సులో బంగారు తాళిబొట్టును పోగొట్టుకుంది ఓ మహిళ. బంగారు తాళిబొట్టు దొరకడంతో పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ వి శంకర్రావుకు అప్పగించి ఆర్టీసి కండక్టర్ కే రాముడు తన నిజాయితీ చాటుకున్నారు. సోమవారం ఆర్టీసీ డిపోకు బాధితురాలు మార్కాపురం జిల్లా పుల్లలచెరువు గ్రామానికి చెందిన దామసాని తిరుపతమ్మను పిలిపించి బంగారు తాళిబొట్టును డిపో మేనేజర్ అప్పగించారు. ఈ సందర్భంగా బాధితులు డిపో మేనేజర్, కండక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. నిజాయితీని చాటుకున్న కండక్టర్ రాముడును ఆర్టీసి డిఎం, అధికారులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఐ సుబ్బయ్య, ఏడీసీలు ముల్లా షరీఫ్, శేషయ్య, ఆచారి, సిబ్బంది వివిఎస్ వాసు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అండ

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)**

ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 89 మందికి 64 లక్షల 10వేల 227 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అందజేశారు. టీడీపీ కార్యాలయంలో లబ్దిదారులకు నగదు చెక్కులను అందించారు. అనంతరం జనార్ధన్ రావు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలో 9కోట్ల 94లక్షల రూపాయలను సిఎంఆర్ఎఫ్ కింద అందించిన విషయాన్ని ప్రస్తావించారు. గత ప్రభుత్వ హయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులుగాని, ఎన్ ఓ సి వంటివి ఇవ్వలేదన్నారు. నియోజకవర్గ పరిధిలోని పేదలు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటే సిఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేయించుకుంటే సాయం అందేలా చూస్తానని దామచర్ల జనార్దన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, గోగినేని రామారావు, గుంటూరు రాంబాబు, తూము రాజేష్, తదితరులు పాల్గొన్నారు.






ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
10.02.26 మంగళవారం


# ర్యాంకుల్లో ఒంగోలు టాప్ !

- 86శాతం మార్కులతో
- ప్రథమ స్థానంలో నిలిచిన ఒంగోలు నియోజకవర్గం
- అభివృద్ధి పనుల పరంగా కొండపి, దర్శి స్థానాలు పర్వాలేదు
- మార్కాపురం, కనిగిరి, గిద్దలూరులో మరింత మెరుగుదల అవసరం
- అద్దంకికి రాష్ట్రవ్యాప్తంగా మెరుగైన 'ఏ' గ్రేడ్ జాబితాలో చోటు
- 75 శాతం మార్కులతో చివరి స్థానంలో సంతనూతలపాడు, ఎర్రగొండపాలెం



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఫిబ్రవరి 9)**

రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ర్యాంకులు కేటాయించారు. ప్రతి నియోజకవర్గానికి మార్కులతో పాటుగా.. ఏ+, ఏ, బి గ్రేడులుగా అసెంబ్లీ నియోజకవర్గాలను విభజించారు. శాసనసభ్యుల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, ఫైళ్ల క్లియరెన్స్, గతంతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితులు ఇలాంటి అంశాలను ప్రాతిపదికగా తీసుకుని నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించారు. ఈ సర్వేలలో వచ్చిన నివేదికల ఆధారంగా ప్రకటించిన ర్యాంకుల్లో 86 శాతం మార్కులతో ఒంగోలు నియోజక వర్గం టాప్ లో ఉండగా, అభివృద్ధి పనుల పరంగా కొండపి, దర్శి ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. మార్కాపురం, కనిగిరి, గిద్దలూరులో మరింత మెరుగుదల అవసరం కాగా, అద్దంకికి రాష్ట్రవ్యాప్తంగా మెరుగైన 'ఏ' గ్రేడ్ జాబితాలో చోటు సంపాదించుకుంది. ఇక 75 శాతం మార్కులతో సంతనూతలపాడు, యర్రగొండపాలెం నియోజకవర్గాలు చివరి స్థానంలో ఉన్నాయి.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన నియోజకవర్గాల ర్యాంకుల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 10 నియోజక వర్గాల్లో 86 శాతం మార్కులతో ఒంగోలు నియోజక వర్గం టాప్‌లో ఉండగా, అభివృద్ధి పనుల పరంగా కొండపి, దర్శి ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఇక 75 శాతం మార్కులతో సంతనూతలపాడు, యర్రగొండపాలెం నియోజకవర్గాలు చివరి స్థానంలో ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన 21 నియోజకవర్గాలు (ఏ+ గ్రేడ్) ఉండగా, ఒంగోలు తృటిలో ఆ జాబితాను మిస్ అయ్యి ఏ గ్రేడ్‌తో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఒంగోలు86 శాతం(ఏ గ్రేడ్), కొండపి 84 శాతం (ఏ గ్రేడ్), దర్శి 82 శాతం (ఏ గ్రేడ్), అద్దంకి 81శాతం (ఏ గ్రేడ్), పర్చూరు 80 శాతం (ఏ గ్రేడ్), చీరాల 79 శాతం (ఏ గ్రేడ్), మార్కాపురం 78 శాతం (ఏ గ్రేడ్), కనిగిరి 77 శాతం (ఏ గ్రేడ్), గిద్దలూరు 77 శాతం (ఏ గ్రేడ్ ), కందుకూరు 76 శాతం (ఏ గ్రేడ్), సంతనూతలపాడు 75 శాతం (ఏ గ్రేడ్), యర్రగొండపాలెం 75 శాతం (ఏ గ్రేడ్)లుగా ఉన్నాయి. అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాలు 'ఏ' గ్రేడ్‌లో స్థిరమైన పనితీరును కనబరిచాయి. ఇక్కడ ఎమ్మెల్యేల వ్యక్తిగత పర్యవేక్షణ, ప్రభుత్వ ప్రాధాన్యత పనుల అమలు స్కోరును కాపాడాయి. మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాలు ప్రధానంగా వెలిగొండ ప్రాజెక్ట్, తాగునీటి సమస్యలపై ఆధారపడి ఉన్నాయి. ఇక్కడ పనుల పురోగతి సంతృప్తికరంగా ఉన్నప్పటికీ, మరిన్ని మెరుగుదలలు అవసరమని సర్వే సూచించింది. సంతనూతలపాడు, యర్రగొండపాలెం జిల్లాలో అతి తక్కువ మార్కులతో 'ఏ' గ్రేడ్ చివరన నిలిచాయి. ఈ నియోజకవర్గాల్లో ప్రజా వ్యతిరేకతను తగ్గించడానికి, అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ఎమ్మెల్యే, నవయోజకవర్గ ఇంచార్జ్ తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం హెచ్చరించింది.


**ఒంగోలు నియోజకవర్గం..**

అభివృద్ధి పనుల పర్యవేక్షణ, మున్సిపల్ సేవల నిర్వహణ, ప్రభుత్వ ప్రాధాన్యత పథకాల అమలులో చూపిన చొరవ వల్ల ఈ 86 శాతం స్కోరు లభించింది. ఒంగోలు నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం సుమారు రూ. 125 కోట్లు కేటాయించింది. నగరంలోని ప్రధాన రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా గాంధీ పార్క్ సమీపంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 'గుంతలు లేని రోడ్లు' పథకంలో భాగంగా గ్రామీణ రహదారుల పనులు కూడా పురోగతిలో ఉన్నాయి. త్రోవగుంట ఆటో నగర్‌లో రూ. 10.94 కోట్లతో కాలువలు, అంతర్గత రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అమృత్ 2.0 ప్రాజెక్ట్ కింద ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌కు తాగునీరు, డ్రైనేజీ మెరుగుదల కోసం రూ. 424.42 కోట్లు మంజూరయ్యాయి. దీని ద్వారా 18 ఓవర్ హెడ్ ట్యాంకులు, 3 ఫిల్ట్రేషన్ ప్లాంట్లు, సుమారు 535 కి.మీ పైప్‌లైన్ నిర్మించనున్నారు. నగరంలో మురుగునీటి సమస్య పరిష్కారానికి రూ. 89 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తున్నారు. పోతురాజు కాలువ, నల్ల కాలువ పూడికతీత పనులు కూడా చేపట్టాలని నిర్ణయించారు. టిడ్కో ఇళ్లను ఉగాది నాటికి లబ్ధిదారులకు అందజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం షెడ్ల నిర్మాణం మరియు ఇతర మౌలిక సదుపాయాల కోసం రూ.5.14 కోట్లు కేటాయించారు. భూ రికార్డుల ప్రక్షాళన, నక్షా ప్రాజెక్ట్ ద్వారా ఒంగోలులో భూ రికార్డుల డిజిటలైజేషన్, వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతోంది. ఇదిలా ఉండగా ప్రకాశం జిల్లాలోని ఏ నియోజకవర్గమూ ఏ+ గ్రేడ్ (90శాతం పైగా) సాధించలేక పోయింది. ఇది జిల్లాలోని ప్రజాప్రతినిధులు, యంత్రాంగం అభివృద్ధి పనుల వేగాన్ని పెంచి, వచ్చే సర్వే నాటికి టాప్ 21 జాబితాలో చేరడానికి కృషి చేయాలని స్పష్టం చేస్తోంది.

## జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు







**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఫిబ్రవరి 9)**

జిల్లాలో తాగునీటికి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. ముఖ్యంగా సురక్షితమైన నీటిని అందుబాటులో ఉంచడంపై దృష్టి పెట్టామన్నారు. సోమవారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, అన్ని శాఖల కార్యదర్శులతో ప్రత్యేక కాన్ఫరెన్స్ జరిగింది. ప్రకాశం భవనం నుంచి ఎస్పీ వి హర్షవర్ధన్ రాజుతో కలిసి కలెక్టర్ ఇందులో వీడియో కాన్ఫరెన్స ద్వారా పాల్గొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా వివిధ అంశాలపై అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. జిఎస్‌డీపీ, స్వర్ణాంధ్ర 2047, పది సూత్రాలు, ఆదాయార్జన శాఖలు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో పురోగతి - 2026-27 ఆర్థిక సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక, రాష్ట్రంలో పెట్టుబడుల (తరువాయి 4లో...)

## అంగరంగ వైభవంగా పురవీధులలో
# వేణుగోపాలుడి రథయాత్ర

### రథోత్సవం, వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఫిబ్రవరి 9)**

మండల కేంద్రమైనతర్లుపాడులో ఫిబ్రవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఉభయదాతల ఆధ్వర్యంలో ఆలయ అధికారి, ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావుల పర్యవేక్షణలో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు, దైవ కార్యక్రమాలు శాస్త్రయుక్తంగా వేద పండితులతో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా అంగరంగ వైభవంగా సోమవారం రథోత్సవ కార్యక్రమం కనువిందులుగా శోభాయమానంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మార్కాపురం జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్‌లు దైవ కార్యక్రమాల్లో పాల్గొని వేద పండితులతో పూజా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. గ్రామ నాయకులతో, ప్రజలతో కొంతసేపు ముచ్చటించారు. అనంతరం రథం పైకి దేవుని పల్లకిని ఎమ్మెల్యే కందుల మోయడం జరిగింది. భక్తుల చేయూతతో రథం పైకి చేర్చి, పూజారులచే దేవుని ముస్తాబు చేసి పురవీధులలో గ్రామ ప్రజలందరూ ప్రధాన వీధులలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామిని ఊరేగించడం జరిగింది. గోపాలుడిని దర్శించుకునేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుండి, సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి డిఎస్పి బి లక్ష్మీనారాయణ, పొదిలి, (తరువాయి 4లో...)

## ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి రూ.55 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

### పంచాయతీ కార్యదర్శి సంపత్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)**

కొత్తపట్నం మండలం కె పల్లెపాలెం పంచాయతీ సెక్రటరీ జె సంపత్ కుమార్ లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడ్డారు. ఏసీబీ డిఎస్పీ రామచంద్రుడు తెలిపిన వివరాల మేరకు కాంట్రాక్టర్ జాజుల జ్వాలారావు చేసిన పనులకు బిల్లులు చెల్లించే (తరువాయి 4లో...)

## మార్కాపురం జిజిహెచ్‌లో పూర్తి స్థాయి వైద్య సేవలు అందించాలి

### -మాజీ ఎమ్మెల్యే అన్నా - గ్రీవెన్స్ అధికారికి వినతి




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 9)**

కొత్తగా ఏర్పడ్డ మార్కాపురం జిల్లా కేంద్రంలోని జి.జి.హెచ్ వైద్యశాలలో వైద్యులు, సిబ్బంది కొరత సమస్య తీవ్ర స్థాయిలో ఉందని, దీంతో వైద్య సేవలు అందక ప్రజలు అవస్థలు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ మేరకు ఆయన మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైద్యశాల అప్ గ్రేడేషన్ (తరువాయి 4లో...)

## టీడీపీలో చేరిన 15 వైసీపీ కుటుంబాలు

### పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, ఫిబ్రవరి 9)**

మండలంలోని గొట్లగట్టు, కాట్రగుంట గ్రామాలకు చెందిన 15 వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం రాత్రి గొట్లగట్టు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆ 15 వైసీపీ కుటుంబాలను పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. (తరువాయి 4లో...)

## జిల్లాలో ప్రజా సమస్యలను అర్థవంతరంగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 9)
మార్కాపురం జిల్లాలో ప్రజా సమస్యలను అర్థవంతరంగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. సోమవారం మార్కాపురంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగావివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను ప్రజల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వీటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అదేవిధంగా మిగతా సమస్యలపై కూడా ఎప్పటికప్పుడు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితే సమస్యల పరిష్కారాలు ఓ కొలిక్కి వస్తాయన్నారు. సమస్యలపై వచ్చే ఆర్జీదారులను పదేపదే కార్యాల యాలకు తిప్పకుండా ఉండేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఇన్చార్జి ఆర్డీఓ ఎస్ జాన్సన్, కనిగిరి డిఏఓ డి బాలాజీ, మార్కాపురం డీఏఓ డి రవీంద్రారెడ్డి, ఇతర అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కలిసిన రైతు ప్రతినిధులు

### సిగరెట్లపై 40 శాతం జీఎస్టీ సరికాదు
### పొగాకు రేట్లపై ప్రభావం చూపే అవకాశం
### కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 9)
పొగాకు రైతు ప్రతినిధులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని కలిశారు. తమ సమస్యల పై ఆయనకు మెమోరాండం అందజేశారు. సిగరెట్ల పై 40 శాతం జీఎస్టీని విధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, కేంద్ర ప్రభుత్వం దాని పై పునరాలోచన చేయాలన్నారు. ఈ నిర్ణయంతో పొగాకు రేట్లు తగ్గే అవకాశం ఉందని, అదే జరిగితే పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. వెంటనే ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, రైతులు నష్టపోకుండా చూడాలని ఎమ్మెల్యేకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ ఎస్ సెక్రటరీ తాటికొండ రమణయ్య, మాదాల లక్ష్మీ నరసింహం, దామా మల్లేశ్వరరావు, కొప్పోలు రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, లింగసముద్రం, ఫిబ్రవరి 9)
మండలంలోని లింగసముద్రం పంచాయితీ జంగంరెడ్డిపాలెం లో సోమవారం జరిగిన రామాలయం ప్రథమ పుష్కర బ్రహ్మోత్సవాలలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులు ఎమ్మెల్యేకి వేదమంత్రాలతో స్వాగతం పలుకుతూ ఆలయంలోనికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల సందర్భంగా, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా గ్రామానికి విచ్చేయగా, వారందరినీ ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేరుపేరునా ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి వెంకట్రావు, పున్నపు చెన్నయ్య, కొట్టే ఆచారి, వెంకట దాసు కొట్టే శేషు, రామిశెట్టి శేషు సింహాద్రి, కొట్టే విష్ణు తేజ, మద్దిశెట్టి శ్రీకాంత్, అన్నంగి రాజేష్, ఫణీంద్ర పాల్గొన్నారు.







## అంగరంగ వైభవంగా పురవీధులలో వేణుగోపాలుడి రథయాత్ర

కనిగిరి సీఐలు రాజేష్‌కుమార్, శ్రీనివాసరావు, తర్లుపాడు, దొనకొండ, కొనకనమిట్ల ఎస్ఐలు వారి సిబ్బంది సుమారు 97 మంది పోలీస్ సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి దేవుని కార్యక్రమం సజావుగా జరిగేందుకు వారి శాయశక్తుల కృషి చేసి కార్యక్రమన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు కారంపూడి రమణాచార్యులు ,కారంపూడి సాయి ,ఆలయ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టీడీపీలో చేరిన 15 వైసీపీ కుటుంబాలు



ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు పాలన, మార్కాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో పెండెం కిష్టయ్య, కుర్ర యోగయ్య, పెండెం చిన కొండయ్య, పెండెం బాలచంద్రుడు, గండూరి చిన బ్రాహ్మయ్య, గొంగటి జై రావు, పెండెం శ్రీను, జల్ది బాబు, చుక్క పెద కాశయ్య, ఊస వీరాంజనేయులు, మోర శ్రీనివాస్ రెడ్డి తదితర కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావుయాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్(బూన్), పరిటాల సుబ్బయ్య, వేముల శ్రీనివాస్, కుందూరు కాశిరెడ్డి, భీమారెడ్డి, నాసరయ్య, అంకాల రోశయ్య, వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.





## మార్కాపురం జిజిహెచ్‌లో పూర్తి స్థాయి వైద్య సేవలు అందించాలి



ద్వారా 100 పడకల ఆస్పత్రి 350 పడకల ఆస్పత్రిగా రూపుదాల్చిందన్నారు. గత ప్రభుత్వంలో 75 మంది వైద్య నిపుణులు, 498 మంది సిబ్బంది పనిచేస్తుండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున వైద్యులను, సిబ్బందిని బదిలీ చేసి, వారి స్థానాల్లో తిరిగి భర్తీ చేయలేదన్నారు. ప్రస్తుతం కేవలం 15 మంది వైద్యనిపుణులు మాత్రమే ఉండడం బాధాకరమన్నారు. గతంలో ఔట్ పేషేంట్స్ సంఖ్య సుమారు 700 నుంచి 800 దాకా ఉండగా, 100 మంది ఇన్ పేషేంట్స్ గా నమోదై చికిత్స పొందేవారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వ ఏలుబడిలో ఔట్ పేషేంట్స్ 250 మంది, ఇన్ పేషేంట్స్ 20 నుంచి 30 దాకా నమోదు కావడం గమనార్హమని తెలిపారు. దీనికి ప్రధాన కారణం వైద్యులు, వైద్యేతర సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటమేనని పేర్కొన్నారు. కేవలం సెక్యూరిటీ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది మాత్రమే ఉన్నారన్నారు. చికిత్సల్లో కీలకంగా ఉండాల్సిన స్టాఫ్ నర్సుల్లో 53 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులివ్వడం దారుణమన్నారు. ఈ చర్య వలన ఆస్పత్రి మూతపడే స్థితికి చేరిందన్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ పెద్దలతో సంప్రదించి మార్కాపురం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అవసరమైన వైద్య నిపుణులను, సిబ్బందిని నియమించి, పూర్తి స్థాయిలో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందేలా చూడాలని ఆయన కోరారు.

## జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు

ప్రతిపాదనలు, ఆర్‌టిజిఎస్-పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, నైపుణ్య అభివృద్ధి- ఉపాధి కల్పన-ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, శాంతిభద్రతల పై ముఖ్యమంత్రి సమీక్షించారు. వేసవిలో తాగునీటికి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లకు స్పష్టం చేశారు. దీనిపై కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని తాగునీటి వనరులకు పరీక్షలు నిర్వహించి జియో ట్యాగింగ్ చేశామన్నారు. ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉండి త్రాగటానికి అనువుగా లేని వాటిని ప్రజలు వినియోగించకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని అవసరమైన మరమ్మతులు చేయించడంతో పాటు ట్యాంకర్ల ద్వారా కూడా సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రికి చెప్పారు. కొండపి నియోజకవర్గంలో లేటు ఖరీఫ్ సీజన్ వలన పూర్తిస్థాయి వివరాలను నిర్దేశిత యాప్ లో నమోదు చేయలేకపోయామన్నారు. ఈ నెలాఖరుకు ఆ వివరాలను కూడా డేటా ఎంట్రీ చేస్తే కేపీఐలో జిల్లా ర్యాంకు మరింత మెరుగవుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో పంచాయితీ కార్యదర్శి రూ.55 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం




నిమిత్తం రూ.55 వేల లంచం డిమాండ్ చేశారు. దానికి ఇష్టపడని కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను సంప్రదించటంతో, లంచం డబ్బుగా రూ.55 వేలు సెక్రటరీ సంపత్‌కుమార్‌కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడిచేసి పట్టుకున్నామన్నారు. సంపత్‌కుమార్‌కు రసాయన పరీక్షలు నిర్వహించి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుడు విజయవాడలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో బీడీఎస్ అభ్యసించారని, 2019 ఏపీపీఎస్సీ ద్వారా పంచాయతీ కార్యదర్శిగా ఎంపిక అయ్యారని తెలిపారు. నిందితుడి పై కేసు నమోదు చేసి నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు. ఈ దాడులలో ఒంగోలు ఏసీబీ సీఐ శేషు, రమేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక నగర్ బాధితులకు న్యాయం చేయాలి

### అర్ధరాత్రి ప్రొక్లైన్లతో, రౌడీలతో దౌర్జన్యంగా ఇళ్లను కూల్చిన వారిని వెంటనే అరెస్టు చేయాలి
### కోర్టు వారి పర్మినెంట్ ఇంజక్షన్ ను బేఖాతర్ చేస్తున్న అధికారులు
### అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అండగా ఆర్డిఓ
### ప్రభుత్వం వెంటనే బాధిత పేదలకు రక్షణ కల్పించాలి
### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్
### గ్రీవెన్స్‌లో బాధితులతో కలిసి సిపిఐ జెసి కి వినతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)
మండల పరిధిలోని ముక్తినూతలపాడు గ్రామ సర్వేనెంబర్ 186/1 లో గత 19 సంవత్సరాలుగా నివాసముంటున్న కార్మిక నగర్ బాధిత పేదలకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో బాధిత కుటుంబాలతో కలిసి సిపిఐ జిల్లా బృందం జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ కోర్టు వారి పర్మినెంట్ ఇంజక్షన్ ఆర్డర్ పేద బాధిత కుటుంబాల పక్షాన ఉన్నప్పటికీ, కొందరు అర్ధరాత్రి ప్రొక్లైన్లతో, వందమంది రౌడీ మూకలతో కలిసి వచ్చి పేదల నివాసాలను కూల్చి వేశారని పేర్కొన్నారు. అడ్డు వచ్చిన పేదలపై రౌడీలు దౌర్జన్యానికి దిగారని ఆరోపించారు. పేదలు కష్టపడి కట్టుకున్న ఇళ్లను పూర్తిస్థాయిలో నేలమట్టం చేశారని పేర్కొన్నారు. ఒంగోలు నడిబొడ్డులో ఇంత జరుగుతున్న ప్రభుత్వ అధికారులు కానీ, పోలీసులు గాని వచ్చిన దాఖలాలు లేవన్నారు. పేదలకు కనీస ఓదార్పు కూడా లేదన్నారు. ఒంగోలు ఆర్డీవో స్థలం యొక్క పూర్వపరాలు పూర్తిస్థాయిలో తెలుసుకోకుండా ఏకపక్షంగా అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు, నీడలేని పేదలు ఇనాం భూములలో గుడిసెలు వేసుకోవడం తప్పు అని ప్రశ్నించారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మిక నగర్ పేద బాధితులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని,దౌర్జన్యంగా పెదాల ఇళ్లను పడగొట్టిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లూరి మురళి, పి. ప్రభాకర్, ఆర్ కరుణానిధి, జిల్లా నాయకులు ముత్తన అంజయ్య, బాధితులు సుధాకర్, సలీం, మహిళలు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పై తక్షణమే పరిష్కరించాలి ఏపీఆర్పిఏ ప్రకాశం జిల్లా శాఖ డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)

ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఏపీఆర్పిఏ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఒంగోలులోని ప్రకాశం భవనం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షుడు జి శేషయ్య అధ్యక్షత వహించారు. తొలుత సంఘ ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాంబాబు మాట్లాడుతూ ధర్నా ఉద్దేశాలను వివరించారు. కార్యక్రమానికి సంఘ గౌరవ అధ్యక్షులు ఏవి పుల్లారావు ప్రారంభించారు. ప్రధానంగా ఈపీఎఫ్ పెన్షన్ దారులకు కనీస పింఛన్ నెలకు 9,000తో పాటు డిఏలు కలిపి నిర్ణయించాలని డిమాండ్ చేయటం జరిగింది. అదే విధంగా ఈపీఎఫ్ పెన్షన్ దారులకు ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలని కూడా ధర్నాలో వినిపించారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఉద్యోగులకు ప్రకటించిన ఎనిమిదవ పిఆర్సి రిపోర్టును తక్షణమే ప్రకటించి అమలు చేయాలని సమావేశం నిర్ణయం తీర్మానించింది. సీనియర్ సిటిజన్లకు రైల్వేలో ప్రయాణ రాయితీని పునరుద్ధరించాలని కూడా ధర్నా కార్యక్రమం లో పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లకు 12వ పి.ఆర్.సినియమించి 30% మంజూరు చేయాలని ,01-07-20 18 నుండి నేటి వరకు పెన్షనర్లకు రావలసిన డిఏ బకాయిలు, పిఆర్సి బకాయిలు వెంటనే మంజూరు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. 2024 నుండి జూలై నుండి రావలసిన కరువు భత్యాలను ప్రకటించాలని మరియు 2024 ఆగస్టు నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లకు గ్రాట్యూటీ ,లీవ్ ఎన్క్యాష్మెంట్ వెంటనే మంజూరు చేయాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులను తక్షణమే



మంజూరు చేయాలని ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. 01-07-20 18 సంబంధించిన డీఏ బకాయిలు ఉద్యోగులు పెన్షన్లు అందరికీ జమ కాలేదని ఈ వ్యత్యాశములను తొలగించి అందరికీ డిఏ బకాయిలను జమ అయ్యేటట్టు చూడాలని కూడా కోరారు. అలాగే పెన్షన్ దారులకు ఎంప్లాయిస్ హెల్త్ కార్డు సంబంధించి 2 లక్షల పరిమితి నుండి 5 లక్షలకు పెంచాలని కూడా వక్తలు డిమాండ్ చేశారు .రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో వివిధ పథకాల క్రింద పనిచేసిన ఉద్యోగుల కు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4000 మరియు ఇతర సంక్షేమ పథకాలు వర్తింపచేయాలి. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ కనీస వేతనం రూ.26,000/- లు చేయాలని, 12వ తేదీ జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ ధర్నాలో ఎం అయ్యప్ప రెడ్డి ఎస్ డబ్ల్యూ



ఎఫ్, ఏపీ ఆర్ పి ఏగౌరవ సలహాదారులు పేరయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, దీూచీూ నుండి జి నాగేశ్వరరావు, బి బ్రహ్మానందరెడ్డి ,ఆర్ నాగేశ్వరరావు, వెంకయ్య ,నాఖ. అజీజ్, యూనియన్ నుండి కె.వెంకటేశ్వర్లు, ఎస్ రంగారావు ,కె వీరాస్వామి రెడ్డి, బ్యాంకు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నుండి కే నారాయణరావు సి బి రావు, వి.వి రత్నం, వెలి ది పార్థసారథి, ఎం కోటేశ్వరరావు ధర్నాను ఉద్దేశించి ప్రసంగించినారు. యూనియన్ కోశాధికారి బివి రావు వందన సమర్పణ చేసినారు. ఈ ధర్నాలో టీవీ.ఆర్ .సుబ్బారావు, సిహెచ్ లక్ష్మీనారాయణ, సింగరాజు శ్రీనివాసరావు, పిచ్చయ్య, నరసింహారావు ,పీ నరసింహారావు, ఎం శ్రీనివాసరావు ఎన్ రామారావు, డి నారాయణ, ఎస్ రాబిన్ రవికుమార్, పీవీ సుబ్బయ్య, ఎస్ కే జానీ సాహెబ్, ఎస్కే ఆంజనేయులు, అంజయ్య, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## శక్తియాప్ ఓ ఆయుధం సిఐ రమణయ్య





(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, ఫిబ్రవరి 9)

మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తియాప్ ఒక ఆయుధంగా పనిచేస్తుందని ఇంకొల్లు సి ఐ రమణయ్య అన్నారు. ఇంకొల్లు మండలం ఎమ్అర్అర్ హై స్కూల్ నందు విద్యార్థులతో సోమవారం ఇంకొల్లు సిఐ రమణయ్య ఆధ్వర్యంలో ఇంకొల్లు ఎస్ఐ సురేష్, చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్ఐ ఏ హరిబాబు, శక్తి యాప్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రమణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత, రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తియాప్ ఉపయోగం, సేవలు గుర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎ ఏ హరిబాబు మాట్లాడుతూ మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా 100, 112, ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు ఎస్ఐ సురేష్, కానిస్టేబుల్ సుబ్బారావు, శక్తి టీమ్ ఎస్ఐ ఏ హరిబాబు, పిసి కే సుబ్బారావు, పాఠశాల కరస్పాండెంట్ చిలుకూరి శ్రీధర్‌రావు, ప్రిన్సిపల్ అంకిత్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## తుంగుడు ఘాట్ రోడ్డు లోయలో కారు బోల్తా - ఒకరు మృతి





(షణ్ముఖ వెలుగు, సిఎస్‌పురం, ఫిబ్రవరి 9)

మండలంలోని తుంగుడు ఘాటు రోడ్డులో కారు లోయలో పడి ఒకరు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్ఐ ఎం వెంకటేశ్వరనాయక్ తెలిపిన వివరాల మేరకు కురిచేడు మండలానికి చెందిన విష్ణు భార్గవ్(25) అనంతపురం జిల్లాలో ఒక దేవస్థానంలో పూజారిగా పనిచేస్తూ గత నెల 17వ తేదీన బేస్తవారిపేట మండలం కోనపల్లిలో సంక్రాంతి పండుగ జరుగు



తిరుమలనాథ స్వామి తిరుణాలకు కోనపల్లి వెళ్లి తిరిగి సిఎస్‌పురం మండలం పెదగోగులపల్లి కారులో బయలుదేరాడు. మార్గమధ్యంలో తుంగుడు ఘాట్ రోడ్‌లో కారు అదుపుతప్పి లోయలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ ఎం వెంకటేశ్వర నాయక్ తెలిపారు.

## మీ కోసం కు 32 అర్జీలు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 9)

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించుటయే లక్ష్యంగా మార్కాపురం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు సోమవారం మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ యు నాగరాజుతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొని, జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను సవివరంగా తెలుసుకుని, అందిన ప్రతి ఫిర్యాదు పై చట్టప్రకారం విచారణ జరిపి సత్వర పరిష్కారం అందిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలియజేస్తూ, అందిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు, సర్కిల్ అధికారులు, సబ్ డివిజన్ అధికారులకు బదిలీ చేసి, వాటి పై త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారిలో నడవలేని స్థితిలో ఉన్న బాధితులకు పోలీస్ సిబ్బంది సహాయం అందించి, వారు స్వేచ్ఛగా తమ సమస్యలను తెలియజేసేలా ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఈ కార్యక్రమంలో భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు, భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదాలు తదితర అంశాలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్‌డివిజన్ కార్యాలయాలలో కూడా అందచేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సిఐ సుబ్బారావు, త్రిపురాంతకం సిఐ అస్సాం, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత కులం అమ్మాయిని పెళ్లి చేసుకున్నామని ఊర్లో నుండి తరిమెందుకు ప్రయత్నిస్తున్నారు

### రూ.12 లక్షలు అప్పు తీసుకున్నామంటూ అసత్య ఆరోపణలు చేస్తున్నారు

### న్యాయం చేయాలంటూ ఎస్పీకి దంపతుల ఫిర్యాదు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)

దళిత యువతని ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు తమ కుటుంబాన్ని ఊర్లో నుండి తరిమివేసేందుకు గ్రామస్తులు ప్రయత్నిస్తున్నారని కొత్తపట్నం మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన దంపతులు కాటూరి రాజేష్, సాత్విక పేర్కొన్నారు. గ్రామంలో తమ కుటుంబానికి రక్షణ కల్పించాలంటూ విన్నవించుకునేందుకు సోమవారం ఎస్పీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపట్నం మండలంలోని సంకువానికుంట గ్రామంలోని ఎస్సీ కులానికి చెందిన సాత్విక ను అదే మండలంలోని రాజుపాలెం గ్రామంలోని గౌడ కులానికి చెందిన కాటూరి రాజేష్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరి పెళ్లిని ఇరు కుటుంబాల పెద్దలు అంగీకరించారు. అయితే గ్రామస్తులు ఎస్సీ కులానికి చెందిన మహిళను ఎలా ఇంటికి తెచ్చుకుంటారంటూ అప్పటినుండి వీరి కుటుంబాన్ని దూరంగా ఉంచడం ప్రారంభించారు. అదే గ్రామానికి చెందిన ఆ ఇంటి పెద్ద కోడలు ఎస్సీ కులానికి చెందిన చిన్న కోడలపై నిత్యం పలు ఆరోపణలు చేస్తూ వేధించడం ప్రారంభించింది. కొంతకాలం తర్వాత వారు కుటుంబానికి దూరంగా వెళ్లారు. తాము ఉండాల్సిన ఇంటిలో ఎస్సీ కులానికి చెందిన మహిళ ఉండటం పట్ల జీర్ణించుకోలేక గ్రామస్తులతో కలిసి ఆ కుటుంబాన్ని వివక్షతో చూడటం ప్రారంభించారు. అంతేకాకుండా అదే గ్రామానికి చెందిన ముక్కు మాధవి అనే పేద మహిళ నుండి రూ.12 లక్షలు అప్పుగా తీసుకున్నట్టు దొంగ ప్రామిసరీ నోట్లు సృష్టించి మమ్మల్ని వేదిస్తున్నారని బాధిత దంపతులు ఆరోపించారు. తమ కుటుంబాన్ని గ్రామంలో నుండి తరిమి వేసేందుకు ప్రయత్నిస్తున్నారని వాపోయారు. తమ కుటుంబానికి గ్రామస్తుల నుండి రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులను కోరారు.









## ఇక రెవెన్యూ కష్టాలకు చెక్ రైతుల ఇబ్బందులు తొలిగేలా చర్యలు

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడి

### లింగసముద్రంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణి

### అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచన





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 9)

రైతుల రెవిన్యూ కష్టాలకు ఫుల్ స్టాప్ పెట్టేలా కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం కొత్తగా ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను లింగసముద్రంలో ఆయన రైతులకు పంపిణీ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సభలో ఆయన పాస్ పుస్తకాలను రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే కార్యక్రమంలో ఇష్టం వచ్చినట్లు రికార్డులు తయారుచేసి, రైతులందరికీ కొత్త సమస్యలు తెచ్చి పెట్టారని విమర్శించారు. అధికారులపై ఒత్తిడితెచ్చి రీ సర్వేను హడావుడిగా చేయించారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను తీర్చే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గారు చెప్పారు. మొదటగా పాసుపుస్తకాలపై జగన్ ఫోటోను తొలగించి, రాజముద్రతో కూడిన పుస్తకాలను ప్రస్తుతం అందిస్తున్నామని చెప్పారు. అలాగే విస్తీర్ణంలో తేడాలు, ఆన్లైన్ సమస్యలు, రికార్డులను సరి చేయడం వంటి కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయని చెప్పారు. చిన్న చిన్న సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలని, అంతకు మించిన సమస్యలను మాత్రమే సబ్ కలెక్టర్ కోర్టుకు వెళ్లేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. రెవిన్యూ అధికారులు ప్రస్తుత రీ సర్వే విషయంలో మరింత బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలకతీతంగా రైతులందరికీ న్యాయం చేయాలని, సున్నితమైన సమస్యలను తన దృష్టికి వెంటనే తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎమ్మార్వో హనుమాయమ్మ, ఎంపీడీవో కట్ట శ్రీనివాసరావు, మండల ఎడ్యుకేషన్ అధికారి మాల్యాద్రి, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, లింగసముద్రం గ్రామపార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, పార్టీ నాయకులు ఆడపా రంగయ్య వంకాయలపాటి మాల్యాద్రి, బింకం శేషయ్య, జంపాల శివ, పొంకం బ్రహ్మయ్య, అంగులూరి చిన్న కొండయ్య, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ముగిసిన క్విస్ ఫెస్ట్ - 2026
# నాలుగు రోజుల పాటు ఘనంగా నిర్వహణ

## వివిధ పోటీల్లో భారీగా పాల్గొన్న విద్యార్థులు
## గెలుపొందిన వారికి నగదుబహుమతి, ప్రశంసపత్రాలు అందజేత
## ముఖ్య అతిథిగా ఏపి రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ఎస్ విజయ్ భాస్కర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)

ఒంగోలులోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న క్విస్ ఫెస్ట్ - 2026 ఘనంగా ముగిసింది. సోమవారం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. నాలుగు రోజుల పాటు జరిగిన వివిధ పోటీల్లో దాదాపు 75 కాలేజీలు, యూనివర్సిటీల నుంచి విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులకు దాదాపు 10 లక్షల రూపాయల విలువ గల బహుమతులు, నగదు బహుమతులు అందజేశారు. ఇక ముగింపు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ఎస్ విజయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న టాలెంట్ ని వెలికి తీసేందుకు ఇలాంటి ఫెస్ట్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు మొబైల్స్ పక్కన పెట్టి అన్నింట్లో భాగస్వామ్యం అవ్వాలని సూచించారు. ఒక ప్రాణాళికతో చదివి, ఇండస్ట్రీలో ఎలాంటి టెక్నాలజీ ట్రెండింగ్ లో ఉందనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చదవాలని అన్నారు. ఎలక్ట్రానిక్స్ లో అద్భుతమైన అవకాశాలు వస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఐటీ ఒక్కటే కాకుండా చాలా రంగాల్లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. అన్ని విషయాలు టెక్స్ట్ పుస్తకాల్లో ఉండవని, మనం స్వతహాగా



నేర్చుకోవాలని చెప్పారు. స్కిల్స్ పెంచుకోవాలని సూచించారు. సోషల్ మీడియా, మొబైల్ కి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం మాట్లాడిన శ్రీ నిడమానూరి ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ బాచిన చెంచు ప్రసాద్ మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగిన ఈ ఫెస్ట్ లో ఎన్నో ప్రాజెక్ట్ లు ప్రదర్శించారని, అవన్నీ అద్భుతంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. విద్యార్థులు ఆ ప్రాజెక్ట్ లను వివరించే తీరు ఆకట్టుకుందని వారి టాలెంట్ చూసి గర్వపడుతున్నానని అన్నారు. ఇక ఈ సందర్భంగా క్విస్ ఫెస్ట్ - 2026 కన్వీనర్ డాక్టర్ సమీర్ కుమార్ దేవరకొండ ఫెస్ట్ రిపోర్ట్ ని చదివి వినిపించారు. దేశంలోని అనేక యూనివర్సిటీల నుంచి విద్యార్థులు హాజరయ్యారని వివరాలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ శ్రీ గాయత్రి దేవి ధన్యవాద ఉపన్యాసం చేశారు. నాలుగు రోజుల పాటు క్విస్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించినట్లు చెప్పారు. ఈ ఏడాది అద్భుతమైన ప్రాజెక్ట్ లు ప్రదర్శించారని అన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో పాల్గొన్న వారికి, గెలుపొందిన వారికి



ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఫెస్ట్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయని అన్నారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి హనుమంతరావు, క్విస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, కో - కన్వీనర్ డాక్టర్ జీఎల్‌వి ప్రసాద్, డాక్టర్ అరుణ్ నంబి, వివిధ విభాగాల డీన్‌లు, డైరెక్టర్లు, హెచ్ వోడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంతగానో ఎంజాయ్ చేశాం...

ఈ సందర్భంగా విద్యార్థులు మేనేజ్‌మెంట్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అద్భుతమైన ప్రదర్శనలు, మ్యూజికల్ కన్సర్ట్, డీజే నైట్ ఎంతగానో అలరించాయని అన్నారు. తమ టాలెంట్ నిరూపించుకునేందుకు ఈ క్విస్ ఫెస్ట్ తమకు ఎంతగానో ఉపయోగపడిందని ఆనందం వ్యక్తం చేశారు.

# నియోజకవర్గంలోని మాజీ సైనికుల నూతన కమిటీ ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 9)

కనిగిరి పట్టణంలోని స్థానిక రోటరీ క్లబ్ నందు సోమవారం మాజీ సైనికుల సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల మాజీ సైనికుల సంక్షేమం మరియు వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గగం అధ్యక్షుడు వింగ్ కమాండర్ కొండలరావు, ఉపాధ్యక్షుడు కె వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి ఓ సత్యనారాయణ, జి ప్రతాపరెడ్డి, కోశాధికారి చెన్నకేశవులు, కోఆర్డినేట్ సభ్యుడు ఆర్ రమేష్, సాంస్కృతిక సభ్యుడు కోమటిగుంట్ల బాబురావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ బి కొండలరావు, ఆనందరావు, జి సుదర్శన్, పివిఆర్ రెడ్డి, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వింగ్ సీడీఆర్ కొండలరావు మాట్లాడుతూ దేశ సేవలో ప్రాణాలకు తెగించి పనిచేసిన మాజీ సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందాల్సిన ఫలాలు సకాలంలో అందేలా కృషి చేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మాజీ సైనికులు పాల్గొన్నారు.

# హై రిస్క్ గర్భిణీల గుర్తింపుతో మాతృ మరణాల నివారణ



(షణ్ముఖ వెలుగు, గోపవరం, ఫిబ్రవరి 9)

బద్వేల్ మండలంలోని తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జి రాజేష్ కుమార్, డాక్టర్ జె వినయ్ కుమార్‌తో పాటు స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ శివ లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ రక్తహీనత లేకుండా పోషకాహారం తీసుకొని సురక్షిత కాన్పు పొందాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలకు రక్త పరీక్షలు, బీపీ, షుగర్ వంటి పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించబడుతాయని తెలిపారు. అలాగే 108 ద్వారా ఉచిత రవాణా, ఉచిత వైద్యం అందించబడుతుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద తొలి కాన్పుకు రూ.5,000 ఆర్థిక సహాయం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పు జరిగితే పట్టణ ప్రాంతాల్లో రూ.600, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,000 ప్రోత్సాహకం, ఆరోగ్య ఆసరా పథకం కింద రూ.5,000 అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సెంట్ జాన్స్ మెడికల్ కాలేజ్, బెంగళూరు వారి ఆధ్వర్యంలో సుమారు 36 మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య బాల్య వివాహాలు నేరమని, లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీలో చేరిన 32 కుటుంబాలు



(షణ్ముఖ వెలుగు, సిఎస్‌పురం, ఫిబ్రవరి 9)

కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్‌లో సిఎస్‌పురం మండలం డిజిపేటకు చెందిన 32 కుటుంబాలు వైసీపీ పార్టీ వీడి టీడీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ పార్టీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, పట్టణ అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రి, రాష్ట్ర కనీస వేతనాల సభ్యుడు బొమ్మనబోయిన వెంగయ్య, టీడీపీ సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, మాలకొండయ్య, సింగిల్ విండో ఛైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, డిజి పేటకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు పావలి తిరుపతయ్య, సీఎస్ పురం ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, పోకల మాల్యాద్రి, పాలిశెట్టి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరీ రహిత బాపట్ల జిల్లాగా తీర్చిదిద్దుదాం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఫిబ్రవరి 9)

వెట్టి చాకిరీ రహిత బాపట్ల జిల్లా చేయవలసిన బాధ్యత మనందరి పై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ నందు వెట్టి చాకిరి నిర్మూలన చట్టం అమల్లోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా జిల్లా బాండెడ్ లేబర్ విజిలన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ కార్మిక శాఖ షాడోస్ డి బి ఆర్ సి ఎస్ఎఫ్ఐ ఆర్ డి స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పోస్టర్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెట్టి చాకిరీ రహిత బాపట్ల జిల్లా చేయవలసిన బాధ్యత మనందరి పై ఉందని తెలిపారు. వేట్టి చాకిరి ఒక అమానుష సామాజిక దురాచారమని, దీనిని నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం 1976లో వేట్టి చాకిరి నిర్మూలన చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని తెలిపారు. చట్టం అమలులోకి వచ్చి ఐదు దశాబ్దాలు గడిచాయని ఈ సందర్భంగా బాపట్ల జిల్లాను వెట్టిచాకిరి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ప్రతిన పునాలనీ పిలుపునిచ్చారు. జిల్లా కార్మిక శాఖ ఏసీఎల్ శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు గౌరవంగా, స్వేచ్ఛతో జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని, వేట్టి చాకిరి చట్టవిరుద్ధమే కాకుండా మానవ హక్కుల ఉల్లంఘన అని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు ఎక్కడైనా వెలుగుచూస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వేట్టి చాకిరి నిర్మూలనకు ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, షాడోస్ ప్రతినిధులు రాజా సల్మాన్, భాగ్య లక్ష్మి, అలేఖ్య, డిబిఆర్‌సి ప్రతినిధులు శ్రీలత, భగవాన్ దాస్, ఎస్ఎఫ్ఐ ఆర్‌డి ప్రతినిధులు కిశోర్, తిరపతిరావు, సుజని, వెట్టి విమోచన కొలేషన్, తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఫిబ్రవరి 9)

లేబర్ కోడ్స్ రద్దు, కనీస వేతనం,ఉద్యోగ భద్రతకై ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని చీమకుర్తి మండలం లో సిఐటియు నాయకులు విస్తృత ప్రచారం చేసారు. ఈ సందర్భంగా గ్రానైట్ వర్కర్స్ యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, మెప్మా ఆర్పి యూనియన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు , జిల్లా నాయకులు పి కల్పన , పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం కార్మికులకు రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాన్ని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలులో తెచ్చారు వీటి వల్ల కార్మికులకు రక్షణ ఉన్న చట్టాలన్ని రద్దయి కట్టు బానిసలుగా మారతారని అన్నారు మరొకవైపు రైతాంగానికి వ్యవసాయ కార్మికులకు నష్టం చేసే విధంగా విద్యుత్ సవరణ చట్టం,విత్తన చట్టం 2025, విబిజి రాంజీ చట్టాలను తీసుకువచ్చిందని మోడీ ప్రభుత్వం కార్మిక,కర్షిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బి వీరాంజనేయులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏడుకొండలు, పి.పద్మ, మెప్మా యూనియన్ నాయకులు దుర్గ, పద్మ శ్రీ వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు



# బద్వేల్లో వైభవంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా జన్మదిన వేడుకలు

## వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 9)

బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా జన్మదిన వేడుకలను బద్వేల్ పట్టణంలోని పలువురు వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక నెల్లూరు రోడ్డులోని మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ నందు బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా పుట్టినరోజు వేడుకలు మున్సిపల్ ఛైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు, ఎంఆర్ఎఫ్ డీలర్ గుర్రంపాటి రమణారెడ్డి, గుర్రంపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అనంతరం తెలుగు గంగ కాలనీలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలోని అనాధ వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి రామసుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు, బద్వేల్ జెడ్పీటీసీ వంకెల పోలిరెడ్డి, బద్వేల్ మాజీ మార్కెట్ ఛైర్మన్ పుత్తా శ్రీరాములు, వాకమళ్ళ నారాయణరెడ్డి (బాబు), వైఎస్ఆర్సిపి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు పెసల నాగరాజు, రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్ నాగలకుంట్ల వివేక్‌రెడ్డి, 4వ వార్డ్ ఇంఛార్జి మడకల రఘురాంరెడ్డి, నాగంవెంకట సుబ్బారెడ్డి, 11వ వార్డ్ ఇంఛార్జి వేముల సుబ్బరాజ, 14వ వార్డ్ ఇంఛార్జి మౌలాలి, 23వ వార్డ్ ఇంఛార్జి షఫీ, 34వ వార్డ్ ఇంఛార్జి అనిల్, వైఎస్సార్సీపీ సీనియర్ నేతలు గొత్తల రమణయ్య, ఘనుమంతు నాగేంద్ర, వెంకట సుబ్బయ్య, సుబ్బారెడ్డి, మాల్యాద్రి, నరసింహులు, తిరుమల హోటల్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి రూ.51,116 విరాళం అందించిన శ్రీజాంబవంత నగర్ కాలనీవాసులు





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 9)
పురపాలక సంఘం, రెండవ వార్డు శ్రీ జాంబవంత నగర్ నందు శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనుల నిమిత్తం కాలనీవాసుల తరపున ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులకు రూ.51,116 విరాళం దేవస్థాన ప్రాంగణం నందు సోమవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ మా జాంబవంత నగర్ నందు 2011వ సంవత్సరంలో శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం నిర్మించాలని సంకల్పించి దేవస్థాన నిర్మాణ పనులు ప్రారంభించి కొంతమేర బేస్ మటము, గోడలు, స్లాబు, గర్భగుడి నిర్మించుకొని ఆర్థిక స్తోమత లేక ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయలేక అనేక సంవత్సరాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అసంపూర్తిగా ఉన్న దేవస్థానం ద్వారానే దైవ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్న సందర్భంలో హిందూ ధర్మాన్ని కాపాడాలనే భావంతో పట్టణంలోని ప్రముఖులు సదరు దేవస్థాన నిర్మాణాన్ని పూర్తిచేసి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని పూర్తి చేయాలని తలంచారు. ఆలయ నిర్మాణ అభివృద్ధి కమిటీగా పది మంది సభ్యులు ఏర్పడి పట్టణంలోని పలువురు దాతల సహకారంతో ఫిబ్రవరి 5వ తేదీ నుండి ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతునడంతో కాలనీవాసులుగా తమ శక్తి మేరకు ఉడతా భక్తిగా రూ.51,116లు ఆలయ నిర్మాణ అభివృద్ధి కమిటీ సభ్యులైన వల్లంకొండు వెంకటరమణ, చాటకొండు వెంకట నాగేశ్వరరావు కు అందించారు. అలాగే దేవస్థాన నిర్మాణానికి సహకరించిన దాతలు అందరికీ పేరుపేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాంబవంత నగర్ పెద్దలు మంకిన గురయ్య, తేళ్ళ రామయ్య, దియ్యాల కోదండ రామ్మూర్తి, గంటా శ్రీనివాసులు, కలివెల శివయ్య, కాలువ చిన్నరాజు, యువకులు దియ్యల హరి, తేళ్ళ సునీల్, తేళ్ల ఓబులేష్, అమిలిపోగు బాబు, కాలువ నాగేంద్రబాబు, కలివెల ప్రసాద్, మహిళలు దియ్యాల దేవమ్మ, ఇర్ల అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు. సోమవారం జాంబవంత నగర్‌లోని కోదండ రామాలయంలో వాస్తు పరంగా ఆలయాన్ని సందర్శించిన వాస్తు రాజు, ఆలయ ప్రాంగణమంతా వాస్తపరంగా ఉందని పలువురు దాతల సహకారంతో త్వరలో వైభవంగా స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కృష్ణా రివర్ క్రాసింగ్ స్విమ్మింగ్ పోటీల్లో 72 ఏళ్ళ సీతారామయ్య గెలుపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)
విజయవాడలో ఈ నెల 8వ తేదీన ఆక్వా డెవిల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన 26వ కృష్ణా రివర్ క్రాసింగ్ స్విమ్మింగ్ పోటీల్లో ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం, తిమ్మసముద్రం గ్రామానికి చెందిన 72 సంవత్సరాలు కలిగిన కొట్ర సీతారామయ్య విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయనను జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిని కొట్ర సీతారామయ్య కలసి తను సాధించిన పథకాలను చూపించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొట్ర సీతారామయ్య ను ప్రత్యేకంగా అభినందించారు. 2026 జనవరి మాసంలో మహారాష్ట్ర రాష్ట్రం నాసిక్‌లో జరిగిన 5వేల మీటర్ల నడక పోటీల్లో పథకం సాధించడం జరిగిందని సీతారామయ్య ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.20 వేల వాటర్ ఫిల్టర్ విరాళం జాయింట్ కలెక్టర్ భావన



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 9)
సేవాసేతు కార్యక్రమంలో భాగంగా భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జాయింట్ కలెక్టర్ భావన రూ.20 వేల విలువ గల వాటర్ ఫిల్టర్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు సోమవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రోగులు, సిబ్బందికి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ పరికరం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా ఎన్టీఆర్ ఆరోగ్య సేవ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## 12న సార్వత్రిక సమ్మెలో కార్మికుల పాల్గొనాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)
ఈ నెల 12వ తేదీన లేబర్ కోడ్స్ రద్దు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కె దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో కార్మికుల పాల్గొని.ప్రచార జాత సిఐటియు నగర కమిటి ఆధ్వర్యంలో నిర్వహించండి జరిగింది. స్థానికంగా కర్నూల్ రోడ్డు పవర్ ఆఫీస్ ,ఆర్టీసీ డిపో, అద్దం బస్ స్టాండ్ మిత్ర స్టాండ్, గుంటూరు రోడ్డు సింధు ట్రాన్స్పోర్ట్ ముఠా కార్మికులు, సివిల్ సప్లై ముఠా కార్మికులు,బాపుజి కాంప్లెక్స్, కొత్తపట్నం బస్టాండ్, రైల్వే స్టేషన్ నెల్లూరు బస్టాండ్, రిమ్స్, ఉడ్ కాంప్లెక్స్, 60 అడుగుల రోడ్డు ,గాంధీ గాంధీనగర్, సాయిబాబా గుడి ,కొప్పలు కార్మికుల పని ప్రదేశాల్లో ,నివాస ప్రాంతాల్లో ప్రచార జాత క్యాంపెయిన్ చేయడం జరిగింది. సిఐటియు ఒంగోలు నగర కమిటి ఆధ్వర్యంలో ప్రచార జాత ప్రారంభం సిఐటియు నాయకులు దామా శ్రీనివాసలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం కార్పోట్లు ప్రయోజనాలు కోసం కార్మికులు లక్ష్యంగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి తీసుకొచ్చి నాలుగు లేబర్ కోడ్స్ అమలులోకి తెస్తూ 2025 , నవంబర్ 21న గెజిట్ విడుదల చేసింది .శతాబ్ద కాలంగా కార్మిక వర్గం ప్రాణ త్యాగం సాధించుకున్న కార్మిక రక్షణగా ఉన్న చట్టాలన్ని రద్దు చేసి కట్టి బానిసలాలుగా మారుస్తున్నారు. మరోవైపు రైతన్న ,వ్యవసాయ కార్మికులు, ప్రజలు ప్రయోజనాలకు పణంగా పెడుతున్న 2025 విద్యుత్ చట్టం, విద్యుత్ సంస్కరణ బిల్లులు మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సమ్మెలో ఉద్యోగుల కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని పిలుపునిచ్చారు. సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ టి మహేష్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ,ఫిక్స్ ఎంప్లాయిమెంట్ ప్రవేశపెట్టరాదని, కార్మికులందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని స్కీం ఒక్కలందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస పెన్షన్ రూ.10,000 ఇవ్వాలని, విశాఖ స్టీల్ ప్రభుత్వం ఆపివేయాలని ఒంగోలు నగరంలో ఈఎస్ఐ సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కార్మిక ప్రజా ఉద్యమ ప్రభుత్వం నిర్బంధం ఆపాలని వేత ఫంక్షన్ విధానాన్ని పునర్ధించాలని, ఈపీఎఫ్ కనీసం రూ.9,000 ఇవ్వాలని తదితర డిమాండ్ల కొరకు దేశవ్యాప్తంగా చేపట్టే సమ్మెలో ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి రమేష్, ఎస్డి హుస్సేన్, తంబి శ్రీనివాసులు, కే శ్రీనివాసరావు, టి విజయమ్మ, భావనారాయణ, జి నరసింహం, ఉద్యోగులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయంలో జిల్లా స్థాయిలో ప్రేరణ ఉత్సవ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)
నవోదయలో ప్రేరణ ఉత్సవ్‌ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయంలో జిల్లా స్థాయిలో ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులు 50 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నవోదయ ప్రిన్సిపాల్ సి శివరాం, కేంద్రియ విద్యాలయ ప్రిన్సిపాల్ యం మనిష్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యాలయ ప్రిన్సిపాల్ సి శివరామ్ మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకత, కళలు, నాయకత్వ లక్షణాలు, సంస్కృతి, వారసత్వం లక్షణాలను పెంపొందించుకోవాలని అన్నారు. ప్రేరణ ఉత్సవ్‌లో భాగంగా కళలు, చిత్రలేఖనం, వ్యాసరచన, గానకచేరీలు పోటీలను నిర్వహించారని, ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాలల నుంచి 50 మంది విద్యార్థులు పాల్గొన్నారని ప్రిన్సిపల్ శివరాం తెలిపారు. ఇందులో 30 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ప్రకారం నేర్చుకోవడానికి అధిక ప్రాముఖ్యతను ఇచ్చారని, ఈ ప్రేరణ ఉత్సవంలో ఒక బాలుడిని, ఒక బాలికను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ప్రకాశం జిల్లా స్థాయిలో మొత్తం 30 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని విద్యాలయ ప్రిన్సిపాల్ సి శివరాం తెలిపారు. అందులో 15 మంది బాలురని, 15 మంది బాలికలను ఎంపిక చేశారని ఆయన తెలిపారు. ఈ ప్రేరణ ఉత్సవంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




## త్వరలోనే రోడ్లు నిర్మిస్తాం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)
డివిజన్‌లో రోడ్లను త్వరలోనే నిర్మిస్తామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. సోమవారం సాయంత్రం నగరంలోని 37వ డివిజన్ సుజాత నగర్ 1వ లైన్ నుండి 10వ లైన్ వరకు, సోనియాగాంధీ నగర్ నందు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పర్యటించారు. కాలవలు, రోడ్లు లేక చాలా ఇబ్బంది పెడుతున్నామని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరం మొత్తం త్రాగునీటి పథకంకు నిధులు మంజూరు కావడం జరిగిందని, అప్పుడు రోడ్లు మరలా కొత్తగా వేయాల్సి వస్తుంది కాబట్టి పూర్తి అయ్యాక రోడ్లు మొత్తం కూడా పూర్తి చేస్తానని తెలియజేసారు. ఈ సందర్భంగా జనార్దన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపల్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా సంబంధిత విభాగాలు, శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరిరక్షించాలని సూచించారు. డ్రైనేజీ కాలువల్లో కొన్ని చోట్ల తాగునీటి పైపులైన్లు వుండటం గమనించారు. అలా ఉండకూడదని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి కలుషితానికి అవకాశం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఇటువంటి సమస్యలు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే బయటపడతాయని, మున్సిపల్ అధికారులు ప్రతి రోజు ఉదయం కాలనీల్లో పర్యటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంకటేశ్వరావు, ఎంఈ ఇసయ్య, ఎంహెచ్ఓ వైష్ణవి, టీడీపీ నగర అధ్యక్షులు అధ్యక్షులు బందారు మదన్, డివిజన్ అధ్యక్షులు మేడికొండ మోహన్, బూత్ ఇంచార్జి బెజవాడ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ క్యాంపును పరిశీలించిన ఎంఈఓ



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఫిబ్రవరి 9)
స్థానిక భవిత కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపును ఎంఈఓ రాజశేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపుకు హాజరవుతున్న విద్యార్థుల వివరాలను, వారి యొక్క పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. హాజరయ్యే వారికి ఎస్కార్ట్, ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, హోమ్ బేస్డ్ అలవెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలోని దివ్యంగా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాంపుకు హాజరైన విద్యార్థులకు ఫిజియోథెరపీ వైద్యులు అంకారావు వైద్య పరీక్షలు నిర్వహించి ఇంటి వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారి తల్లిదండ్రులకు వివరించారు. క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయించుకోవడం వల్ల దివ్యాంగ విద్యార్థులకు మార్పు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టిలు బాల విజయ, హుసేని, నజీర్, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు సాయిబాబా ఆలయ 10వ వార్షికోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 9)
మండలంలోని కొత్తపాలెం పంచాయతీ మున్నంవారిపాలెం రైల్వే గేటు సమీపంలోని వేంచేసివున్న శ్రీ షిర్డి సాయిబాబా ఆలయ 10వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలయనిర్వహక దంపతులు లలితా-శ్రీనివాసరెడ్డి అధ్వర్యంలో అలయ అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో సోమవారం బాబా సచ్చరిత్ర పారాయణం ఏకవాహము నిర్వహించినట్లు అలయ నిర్వహకులు రాజు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అలయ నిర్వహకులు రాజు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మంగళవారం శ్రీ షిర్డి సాయిబాబా ఆలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా బాబా మందిరంలో తెల్లవారుజాము నుండే అభిషేకములు, ప్రత్యేక పూజా, విష్ణు సహస్రం, లలితా సహస్రనామాలు నిర్వహించున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సాయిబాబా కృప పొందాలని కోరారు.

## కార్మికుల భద్రతే ప్రామాణికం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)
రొయ్యల పరిశ్రమలలో కార్మికుల భద్రత ,పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నివారణ చట్టం,2013 గోడ ప్రతులను గౌరవనీయ కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ వినోద్ కుమార్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ రొయ్యల పరిశ్రమల్లో కార్మికులు అనేక రకాలైనటువంటి సమస్యలలో పనిచేయడం జరుగుతుంది,అలాంటి పరిస్థితుల్లో మహిళా కార్మికుల యొక్క భద్రతకు సూచనలు, పని ప్రదేశాలలో మహిళల పై లైంగిక వేధింపులకు జరగకుండా నివారణ చట్టం, 2013 గోడ ప్రతులను తయారుచేసి కార్మికులకు అవగాహన కార్యక్రమాలు కల్పించడంలో సార్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ కృషి అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ డివి శివప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి పరమేశ్వరం, సార్ట్స్ జిల్లా మేనేజర్ సుజిని, సిఫార్డు కో ఆర్డినేటర్ బడుగు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు నష్టం చేసే విబిజి రాంజి చట్టాన్ని రద్దు చేయాలి

## ఎన్ఆర్ఈజీఎస్ పేరుతోనే పాత చట్టాన్ని కొనసాగించాలి






(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 9)
కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ స్థానంలో విబిజి రాంజి చట్టాన్ని తెస్తూ చేసిన జీవోను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కనిగిరి ఎంపీడీవోకి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన ధర్నా కార్యక్రమంలో భాగంగా కనిగిరి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి జీపీ రామారావు మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, కేంద్రమే 90 శాతం నిధులు భరించి పాత చట్టాన్ని అమలు చేయాలని, 200 రోజులు పని దినాలు కల్పించి రోజువారీ వేతనం రూ.800లు ఇవ్వాలని, పని అడిగిన వెంటనే పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు పని కల్పించ లేని పక్షంలో సంవత్సరంలో రూ.12 వేలు ఇవ్వాలని, ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలైన టెంటు, మజ్జిగ సదుపాయం కల్పించాలని, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని, వంద రోజులు పని చేసిన వారికి గడ్డపారులు పంపిణీ చేయాలని, సమ్మర్ అలవెన్స్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్రమే 90 శాతం నిధులను రాష్ట్రాలకు ఇచ్చి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వంలోనే కొనసాగాలని కోరారు. ముఖ ఆధారిత ఆదరణ రద్దు చేయాలని, రెండు పూటలా పని విధానాన్ని రద్దు చేయాలని రామారావు డమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు జి తిరుపాలు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు షేక్ ఖాసీం పీరా, యేరువారిపల్లి శాఖ కార్యదర్శి యు వెలుగొండయ్య, హనీఫ్ నగర్ శాఖ కార్యదర్శి సయ్యద్ ఖాదర్ మస్తాన్, మహిళా సమాఖ్య నాయకులు జయంపు అంకమ్మ, ప్రమీల, మాలకొండయ్య, కేశారపు తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపస్ మార్కాపురం జిల్లా కార్యవర్గం ఎంపిక





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 9)
ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం మార్కాపురం జిల్లా ఎన్నికలు స్థానిక వివేకానంద విద్యాపీఠం నందు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ మాట్లాడుతూ టెట్ నుండి ఉపాధ్యాయులను మినహాయించడానికి కేంద్ర విద్యాశాఖ మంత్రితో సంప్రదింపులు జరుపుతున్నామని త్వరలో ఉత్తర్వులు విడుదలవుతాయని అన్నారు. సర్వీస్ రూల్స్ అమలుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి అన్ని కేడర్ల ప్రమోషన్ కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘటన కార్యదర్శి సిహెచ్. శ్రావణ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది మానసిక సంసిద్ధతతో చేసే పని అని దానిని ప్రభుత్వ అధికారులు అనేక విధాలుగా ఇబ్బందులు పెడుతున్నారని అలాగే జిల్లా స్థాయిలో జరగాల్సిన పనులను కూడా రాష్ట్రస్థాయి నుంచి నిర్వహిస్తున్నారని, బోధనేతర పనులు ఎక్కువగా ఉండటంతో ఉపాధ్యాయులు మానసిక ఇబ్బందికి గురి అవుతున్నారని, ఈ పని సరికాదని రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని సరిజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా నూతన కమిటీ ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల అధికారిగా కే వెంకటేశ్వర్‌రెడ్డి వ్యవహరించగా పరిశీలకులుగా సిహెచ్ శ్రావణ్ కుమార్ వ్యవహరించారు. మార్కాపురం జిల్లా అధ్యక్షుడిగా కే శంకర్రావు, ప్రధాన కార్యదర్శిగా కే శ్రీనివాసులు, కోశాధికారిగా వి రమణయ్య, గౌరవాధ్యక్షులుగా వై కోటేశ్వరరావు, సంపర్క అధికారిగా కె విశ్వేశ్వరరావులతో పాటు ఉపాధ్యక్షులుగా పి కృష్ణయ్య, ఏ శ్రీకృష్ణ, పి శ్రీనివాసులు, బి శ్రీనివాసులు, యం గీతా, కార్యదర్శులుగా బి శ్రీనివాసులు, కేవీ సుబ్రమణ్యం, ఎన్‌వి రమణ, జె రమాదేవి, కార్యవర్గ సభ్యులుగా పి రమేష్ నాయుడు, వివి సుబ్బయ్య, జె నరసింహ, డి అనురాధ, పి లోకనాథం, జి నాగేంద్రుడు, తదితరులు ఎంపికయ్యారు. మార్కాపురం డివిజనల్ కార్యదర్శిగా కె బ్రహ్మరావు, కనిగిరి డివిజనల్ కార్యదర్శిగా ఏవి నారాయణ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి టి దిలీప్ చక్రవర్తి, జిల్లా బాధ్యులు బి గుణ ప్రసాద్, వి చంద్రశేఖర్, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలి

## జిల్లా సంయుక్త కలెక్టర్ కల్పనా కుమారి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)
"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో అందిన అర్జీలకు నిర్ణీత గడువులోపు నాణ్యతతో పరిష్కారాన్ని చూపాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, కళావతి, విజయజ్యోతి, మాధురి లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లీనిక్‌ల ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ యస్‌యల్‌ఏ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో మొత్తం 513 వినతులు రాగా అందులో రెవెన్యూ సంబంధిత అంశాల పై 358 వినతులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# వచ్చే బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టు

# రూ.2 వేల కోట్లు కేటాయించాలి

## ధర్నాలో అఖిల పక్ష నేతల డిమాండ్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 9)

వర్షాధారం తప్ప ఏమాత్రం నీటి ప్రత్యామ్నాయం లేని మార్కాపురం జిల్లా ప్రజానీకానికి వరప్రసాదమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు వచ్చే బడ్జెట్లోనైనా రూ 2 వేల కోట్ల నిధులను కేటాయించాలని సిపిఐ జిల్లా నాయకులు అందే నాసరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణ పనులకు నిధులు కేటాయించడంతో పాటు ముంపు గ్రామ బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, లోక్ సత్తా తదితర (అఖిల పక్ష కమిటీ) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అందే నాసరయ్య మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన జరిగి మూడు దశాబ్దాలు కావస్తున్న నేటికీ పూర్తి కాకపోవడం ఈ ప్రాంతం పట్ల ప్రజల పట్ల పాలకవర్గాలకు వున్న నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా అర్థమవుతుందని విమర్శించారు. ఇదే ప్రాజెక్టుకు నాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయడం జరిగిందని, అయితే నిధుల కేటాయించ కుండా మాటలతో కాలం వెళ్లబుచుతున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రం ఈ ప్రాజెక్టు పట్ల తమ పార్టీలకే చిత్తశుద్ధి ఉన్నట్లుగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుంటున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని పదేపదే చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం మరోవైపు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి, మ్యూజియంను రూ.175 కోట్లతో ఎలా నిర్మిస్తారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి తక్షణమే రూ 2,000 కోట్ల నిధులను మంజూరు చేయాలని సిపిఐ జిల్లా నాయకులు అందే నాసరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం డివిజన్ కార్యదర్శి డి సోమయ్య మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన 13 గ్రామాల ప్రజలకు నేటికీ ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయకపోవడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు.



ఇదే విధంగా కొనసాగితే ఈ ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తవుతుందో అర్థం కావడం లేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ కె సైదా మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం కోసం నిధులు కేటాయించకుండా రాష్ట్ర మంత్రులు వెలిగొండ ప్రాజెక్టు ను సందర్శించినంత మాత్రాన ఉపయోగం లేదని విమర్శించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గత నాలుగు ఐదు నెలలలో నాలుగు సార్లు ప్రాజెక్టును సందర్శించడం మినహా ఒక్క రూపాయి కూడా నిధులను మంజూరు చేయలేదని విమర్శించారు. నిరంతరం కరువు కాటకాలతో సతమతమవుతున్న మార్కాపురం జిల్లా ప్రజల సమస్యల గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా దుయ్యబట్టారు.

ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఎస్ కె కాసిం, నాయకులు గుండాల కాశయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డికెఎం రఫీ, రైతు సంఘం జిల్లా నాయకులు గాలి వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కె మహబూబ్ భాష, రెహానా బాను, లోక్ సత్తా పార్టీ నాయకులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లకమ్మ వంతెన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ








(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 9)

వినుకొండ మండలం గోకనకొండ నుండి పువ్వాడ గ్రామాల మధ్య గుండ్లకమ్మ నదిపై నిర్మిస్తున్న హై లెవల్ బ్రిడ్జి పనులను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సోమవారం పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణంలో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో గుండ్లకమ్మ వాగు పొంగి ప్రవహించడం వల్ల గోకనకొండ, పువ్వాడ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ వంతెన పూర్తయితే రవాణా కష్టాలు తొలగిపోతాయని ఆయన పేర్కొన్నారు. వీలైనంత త్వరగా వంతెనను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లకు, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జనసేన నాయకులు నిశంకర శ్రీనివాసరావు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముటుకూరు ఎస్సీ కాలనీ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును కొనసాగించండి

కుక్క ముడి ప్రసాద్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 9)

మాచర్ల నుండి మండాది, పట్లవీడు, ఎర్రబాలెం మీదుగా ముటుకూరు వెళ్ళు సర్వీస్ బస్సు ముటుకూరులోని ఎస్సీ కాలనీ చివర బస్ స్టాప్ వరకు నడపాలని బస్సు అక్కడకు వచ్చు లాగున చూడాలని, అక్కడ ప్రయాణికులను ఎక్కించుకోవాలని కోరుతూ సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మాచర్ల డిపో మేనేజర్, మాచర్ల సూపరింటెండెంట్ మురళికి పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మాచర్ల నుండి పట్లవీడు- ముటుకూరు సర్వీస్ గల బస్సు ముటుకూరు వరకు వచ్చి ప్రయాణికులను ఎక్కించుకొని మాచర్లకు తిరిగి వెళ్తుందని,ఈ బస్సు ముటుకూరు లోని బ్రహ్మంగారి గుడి వద్ద వరకే వచ్చి తిరిగి మాచర్లకు వెళుతుందని, వాస్తవంగా అక్కడనుండి ఎస్సీ కాలనీ అర కిలోమీటర్ దూరం ఉంటుందని, ఎస్సీ కాలనీ ప్రయాణికులు అక్కడ బస్సు దిగి ఇళ్లకు వెళ్ళటానికి ఇబ్బందులు పడుతున్నారని, ప్రధానంగా వృద్ధులు గర్భిణీలు వికలాంగులు ఇబ్బందులు పడవలసి వస్తుందని, అలాగే ఎస్సీ కాలనీ ప్రయాణికులు బస్సు ఎక్కడానికి అక్కడకి రావాలన్న ఇబ్బందులు పడుతున్నారని, గతంలోనే ఎస్సీ కాలనీ చివర బస్సు ఆగటానికి బస్ స్టాప్ ఏర్పాటు చేయబడటం జరిగిందని అక్కడ బస్సు మలుపుకోవడానికి స్థలం కూడా అనుకూలంగా ఉంటుందని, ఈ సమస్యను పరిష్కరించాలని, ఎస్సీ కాలనీ ప్రయాణికుల మేలుకోరి వెంటనే పట్లవీడు ముటుకూరు సర్వీస్ గల బస్సు ఎస్సీ కాలనీ చివర వరకు వచ్చు లాగున అక్కడ ఆగి ప్రయాణికులను ఎక్కించుకొను లాగున చూడాలని ఆయన అన్నారు. ఈ సమస్య పై ఏపీఎస ఆర్టీసీ మాచర్ల డిపో సూపరింటెండెంట్ మురళి సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ వారికి ధన్యవాదాలు తెలిపారు. విజ్ఞాపన పత్రం అందజేసిన వారిలో దళిత బహుజన భీమ్సే న రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, దళిత సీని యర్ నాయకుడు పరిమళ్ళ రాజారావు, తదితరులు ఉన్నారు.

## భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలి

## అధికారులను ఆదేశించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 9)

వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ వారి కార్యాలయంలో ఈ నెల 15వ తేదీన జరగనున్న మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామి వారి తిరుణాల ఏర్పాట్ల పై సోమవారం కీలక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొని తిరుణాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. తిరుణాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, రాజకీయ నాయకులు సమన్వయంతో పనిచేయాలని చీఫ్ విప్ సూచించారు. తాగునీరు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పరమైన అంశాల పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వివిధ శాఖల అధికారులు, జనసేన నాయకులు నిస్సంకర శ్రీనివాసరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

ప్రభుత్వ చీఫ్ విప్ జీవి




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 9)

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్, సీనియర్ ఎమ్మెల్యే విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. రైతుల ఆకాంక్షకు అనుగుణంగా రాజముద్రతతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. వినుకొండ మండలం గోకనకొండ గ్రామంలో సోమవారం నిర్వహించిన "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ విప్ జీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే పూర్తయిన గ్రామాల్లో 22 లక్షలకు పైగా రాజముద్ర తో పాస్ పుస్తకాలు ప్రభుత్వం జారీ చేసిందన్నారు. గత వైసిపి పాలనలో రైతుల పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ ఫోటోలు వేసుకున్నారని, చివరికి సర్వే హద్దురాలు సైతం వదల్లేదు అన్నారు. ఫోటోలకి చిహ్నాలకు కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆయన ఎద్దేవా చేశారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులు సరిచేస్తూ కూటమి ప్రభుత్వం భూ యజమానులకు హక్కులు కల్పిస్తున్నారని తెలిపారు. గతంలో భూమి సబ్ డివిజన్ చేసేందుకు 550 రూపాయలు చెల్లించాల్సి ఉందని, నేడు కూటమి ప్రభుత్వ పాలనలో కేవలం 50 రూపాయలతో సబ్ డివిజన్ చేయటం జరుగుతుందని, సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రైతు సంక్షేమ ప్రభుత్వం సాగుతుందన్నారు. రైతు ఆర్థిక ఆదాయం పెంచేందుకు ఉద్యాన పంట సాగును కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తూ అనేక రాయితీ రుణాలు అందిస్తుందన్నారు. రైతులకు అందిస్తున్న సంక్షేమ రాయితీలను సద్వినియోగం చేసుకొని రైతు ఆర్థిక ప్రగతి సాధించాలని ఆయన కోరారు. గత వైసిపి పాలనలో గ్రామంలో వర్గాల మధ్య చిచ్చు, ప్రజల మధ్య వివాదాలు పెట్టి ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో అశాంతిని నెలకొల్పారన్నారు. పచ్చని పల్లెలు ప్రశాంతంగా ఉండాలని, గ్రామాల అభివృద్ధి ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో అన్ని పార్టీలకు చెందిన ప్రజలు ఐక్యంగా ఉండి, ఎన్నికల సమయంలో ఎవరి అభిమానానికి తగ్గట్టుగా ఓట్లు వేసుకొని అనంతరం గ్రామాభివృద్ధికి గ్రామ పెద్దలందరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



## ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిపాదిత రక్షణ ప్రాజెక్టుల సత్వర అభివృద్ధికి, వ్యవస్థ బలోపేతానికి చొరవ చూపండి

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరిన ఎంపీలు లావు, మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)

ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, రక్షణ తయారీ రంగాలకు సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై చొరవ చూపి త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ను నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సోమవారం ఢిల్లీలో కలసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పిస్తూ రాష్ట్ర అభివృద్ధి, దేశ రక్షణ బలోపేతానికి ఈ ప్రాజెక్టులు అత్యంత కీలకమన్నారు. రాష్ట్రంలో ప్రతిపాదిత దొనకొండలో ఎయిర్ ఫోర్స్ స్టేషన్ స్థాపన, నెల్లూరులో ఉత్కర్ష అల్యూమినియం ధాతు నిగమ్ లిమిటెడ్ (యుఏడిఎన్ఎల్) అల్యూమినియం అలాయ్ ప్లాంట్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్ళాలని, అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎమ్ సిఏ) లైట్ తయారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, విశాఖపట్నం సమీపంలో నౌకాదళ పరికరాలు, ఆయుధాల పరీక్షా కేంద్రం వంటివి చేపట్టాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ మంజూరు, రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన తయారీ హబ్‌లను కలుపుతూ పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, స్వదేశీ రక్షణ ఉత్పత్తిని ప్రోత్సహించడం, రాష్ట్రంలో ఏరోస్పేస్ రక్షణ తయారీ హబ్‌ల అభివృద్ధి, ఇందులో ఐఐటి తిరుపతిలో డిఆర్డిఓ ఇండస్ట్రీ--అకాడెమియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపన, సాధారణ ఆయుధ నిల్వ విధానం రూపకల్పనలో చొరవ చూపాలన్నారు. ఈ ప్రాజెక్టులకు త్వరిత ఆమోదాలు లభిస్తే 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాల సాధనకు తోడ్పడటంతో పాటు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి, దేశ రక్షణ స్వావలంబనకు దోహదపడుతుందని పేర్కొన్నారు.